మేయర్ మహేందర్‌గౌడ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

బండ్లగూడ, జనవరి 25: నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్‌పై స్థానిక నాయకుడు ప్రేమ్‌గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసులు నిర్మించుకున్న కమ్యూనిటీ హాల్ గోడలను కార్పొరేషన్ నిధుల నుంచి నిర్మించినట్లు చూపించి.. ఆ నిధులను సహా చేశారన్నారు. ఆదర్శనగర్ కాలనీలో కాలనీ వాసులందరూ కలిసి పదేళ్ల కిందట కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకుని.. మొదటి అంతస్తుకు స్లాబ్ కూడా వేశారన్నారు. అయితే, మొదటి అంతస్తు స్లాబ్‌కు చుట్టూ గోడల నిర్మాణానికి రూ. 40 లక్షల అంచనా వ్యయాన్ని రూపొందించారన్నారు. రూ. 3 లక్షలతో నిర్మించాల్సిన గోడల నిధులను మహేందర్ గౌడ్ స్వాహా చేసి కమ్యూనిటీ హాల్‌ను కార్పొరేషన్ నిధులతో నిర్మించినట్లు చూపించారన్నారు. ఈ విషయం కాలనీ వాసులకు తెలిసిందన్నారు. మేయర్ మహేందర్‌గౌడ్ శిలాఫలకాన్ని మార్చేశారని తెలిపారు. ప్రజల సొమ్మును అభివృద్ధి కోసం వాడుకోవాల్సింది పోయి దుర్వినియోగం చేశారని, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. త్వరలో మరిన్ని నిధుల గోల్‌మాల్‌ను కూడా బయట పెడుతామన్నారు.

మహిళా పోలీసులపై చర్యలు తీసుకోవాలి

హిమాయత్‌నగర్, జనవరి 25: నూతన హైకోర్టు భవన నిర్మాణం కోసం రాజేంద్ర నగర్‌లోని అగ్రికల్చర్ విశ్వవిద్యాలయ భూములను కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థినుల పట్ల మహిళా పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గమని సీపీఐ నగర కార్యదర్శి ఎస్.ఛాయదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం అమానుషమని, విద్యార్థినిపై దురుసుగా ప్రవర్తించిన మహిళా పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మున్సిపాలిటీల్లో... అవిశ్వాసాల లొల్లి

- మణికొండ, బండ్లగూడ మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలు
- నార్సింగిలోనూ కొనసాగుతున్న అంతర్గత మంతనాలు
- ఎక్కడికక్కడ రాజకీయ సమీకరణాలపై ఉత్కంఠ

మణికొండ మున్సిపల్ కార్యాలయం

మణికొండ, జనవరి 25 : రాష్ట్రంలో ఓ వైపు కొత్త సర్కారు కొలువు తీరగా.. మరో పక్క నగర శివారు మున్సిపాలిటీల పదవీ కాలం నాలుగేళ్లు పూర్తికావస్తున్న తరుణంలో ఆయా పాలకవర్గాలు మార్పు కోసం గ్రూపు రాజకీయాలకు తెరలేపుతున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 22 మంది కార్పొరేటర్లకు గాను 14 మంది కార్పొరేటర్లు మేయర్ మహేందర్‌గౌడ్‌పై అవిశ్వాస పెట్టాలంటూ జిల్లా కలెక్టర్ శశాంకను కలిసి విన్నవించిన విషయం తెలిసిందే. తాజాగా.. మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్‌పై అవిశ్వాసం ఏర్పాటు చేయాలని కోరారు. వారం రోజుల కిందట మున్సిపాలిటీలోని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 12 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టాలంటూ జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇదిలా ఉండగా.. నార్సింగి మున్సిపాలిటీలోనూ అవిశ్వాసాన్ని పెట్టి ప్రస్తుత చైర్‌పర్సన్ రేఖాయాదగిరిని తప్పించాలని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అప్పుడే క్యాంపు రాజకీయాలకు మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పలువురు కౌన్సిలర్లతో కలిసి ఏడాది కాలానికి అవిశ్వాసం ఎందుకని వారించినా పట్టించుకోకుండా సొంత పార్టీలోనే బలం ఉన్నదని, ప్రస్తుత నార్సింగి చైర్‌పర్సన్ రేఖ సైతం కొత్తవారికి అవకాశం కల్పించేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తుండటంతో కొత్త చైర్మన్‌ను ఎన్నుకోవాలని మెజార్టీ కౌన్సిలర్లు సమాయత్తమవుతున్నారు.

మణికొండలో మెజార్టీ సాధ్యమేనా..?

మణికొండ మున్సిపాలిటీలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. కాంగ్రెస్‌కు 8 ఉండగా.. అందులో ఒకరు అసమ్మతి వర్గంలో చేరగా, బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన లావణ్య కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌కు 8 మంది బలం ఉండగా, బీజేపీ పార్టీకి ఆరు మంది కౌన్సిలర్లు ఉన్నారు. వారిలో ఇద్దరు బీఆర్ఎస్ గూటికి చేరడంతో కేవలం బీజేపీలో నలుగురు కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఐదుగురు కౌన్సిలర్లు గెలుపొందగా.. ఒక కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ చేరడంతో బలం నాలుగుకు చేరింది. అయితే, ఇటీవల బీజేపీ నుంచి ఇద్దరు, ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఒకరితో బీఆర్ఎస్ బలం ఏడుకు చేరింది. బలా బలాలు ఇలాఉంటే.. బీజేపీ నుంచి నలుగురు, కాంగ్రెస్ నుంచి ఒక్క కౌన్సిలర్ మద్దతు కూడగట్టి అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. అయితే, నాలుగేళ్ల పూర్తి తర్వాత వన్‌థర్డ్ మెజార్టీ ఉంటేనే పాలకవర్గం మార్పునకు అవకాశం ఉంటుంది. అంటే కనీసం 13 మంది కౌన్సిలర్ల మద్దతును తప్పనిసరిగా నిరూపించుకుంటేనే చైర్మన్, వైస్ చైర్మన్ల పదవులను మార్చే వీలు ఉంటుంది.

బండ్లగూడ కార్పొరేషన్‌లోనూ..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోనూ 22 మంది కార్పొరేటర్లకు గాను.. ఒక కార్పొరేటర్ మృతిచెందగా.. 21 మందిలో 16 మంది కార్పొరేటర్లు ఏకపక్షంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాసాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇప్పటికే ఈ కార్పొరేటర్లకు సంబంధించిన సంతకాల విచారణ, వివరణ పత్రాలను కలెక్టర్ కార్యాలయ సిబ్బంది సేకరించడం కూడా పూర్తి అయ్యింది. దీంతో తేదీ ప్రకటించే వరకు 16 మంది కార్పొరేటర్లు క్యాంపు రాజకీయాల్లో బీజీగా ఉన్నారు. తేదీ ప్రకటించిన తర్వాత అవిశ్వాసాన్ని నెగ్గించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుత మేయర్ మహేందర్‌గౌడ్‌కు బదులుగా కొత్త వ్యక్తిని తెరపైకి తీసుకువచ్చేందుకు కార్పొరేటర్లు ఏకపక్షంగా ఉన్నారు.

నార్సింగి మున్సిపాలిటీలోనూ..

నార్సింగి మున్సిపాలిటీలో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉండగా.. వీరిలో బీఆర్ఎస్‌కు 10 మంది, కాంగ్రెస్‌కు-5, బీజేపీకి-2, ఇండిపెండెంట్-1 ఉన్నారు. ఎక్స్ అఫీషియో ఓటర్లుగా ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఉన్నారు. అయితే, ప్రస్తుతం ఇక్కడ బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్‌పర్సన్‌గా దారుగుపల్లి రేఖాయాదగిరి కొనసాగుతున్నారు. గతంలో ఇతరులకు ఇచ్చిన మాటప్రకారం తన చైర్‌పర్సన్ పదవిని అప్పగించేందుకు ఆమె సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నుంచి సైతం తమ మద్దతు ఉందంటూ ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు వ్యూహాలకు పదునుబెట్టారు. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో మంతనాలు జరిపి చైర్మన్ పదవిని ఏడాది కాలమైనా తమకే కట్టబెట్టాలని, వైస్ చైర్మన్‌ను యథావిధిగా ఉంచి.. కేవలం చైర్మన్‌ను మాత్రమే మార్చాలనే ఉద్దేశంతో నాయకులు పావులుకదుపుతున్నారు. ఇందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు సైతం పరోక్షంగా సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అదిసాధ్యమేనా.. అంటూ రాజకీయ వర్గాల్లో చర్చసాగుతోంది.

27న బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

- హాజరుకానున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్, జనవరి 25: రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల్ని సన్నద్ధం చేసే ఉద్దేశంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా రానున్నారని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈసారి సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారన్నారు. యూసుఫ్‌గూడలోని మహమూద్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి సమావేశం ప్రారంభమవుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ నాయకులంతా సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు..

రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

జూబ్లీహిల్స్, జనవరి 25: ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నదని, భవిష్యత్ తరాలు భద్రంగా ఉండాలంటే ప్లాస్టిక్ పెనుభూతం నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని ఎస్‌జీబీ హైస్కూల్‌లో ఆ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయడంతో పాటు ప్రకృతి మాతను కాపాడదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్, ట్రెజరర్ రిజ్వాన్, స్కూల్ కరస్పాండెంట్ అశోక్ కుమార్ యాదవ్, ప్రిన్సిపాల్ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటీజన్‌కు సత్కారం

ఖైరతాబాద్, జనవరి 25 : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, డీసీ ప్రశాంతి నేతృత్వంలో ఉద్యోగులు ఓటరు హక్కును గౌరవిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్కిల్ 18 కార్యాలయంలో సీనియర్ సిటిజన్ నండూరి ప్రభాకరంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

కాటేదాన్‌లో సమ్మె కరపత్రం ఆవిష్కరణ..

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 25: కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలన్నీ ముందుకొచ్చి దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పిలుపునిచ్చారు. గురువారం కాటేదాన్ సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాల్ హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దామన్నారు. రాష్ట్రంలో సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలన్నింటినీ వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికులందరూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు, కార్యదర్శి ఎం.చంద్రమోహన్, ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.పార్వతి, పి.శ్రీనివాస్, ఎన్.జంగయ్య, భాస్కర్, వెంకటయ్య, ప్రేమాజీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బల్దియా కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన కార్పొరేటర్

కమిషనర్ రొనాల్డ్ రాస్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 25: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. డివిజన్ పరిధిలోని సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఏర్పడి 40రోజులు గడుస్తున్నా.. ఇంకా జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌ను ఏర్పాటు చేయలేదన్నారు. కౌన్సిల్ సమావేశాలను నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి..

హిమాయత్‌నగర్‌లో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న మహాలక్ష్మీ రామన్‌గౌడ్

హిమాయత్‌నగర్, జనవరి 25: బస్తీలు, కాలనీల్లో ఉండే పేద ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి. మహాలక్ష్మి రామన్‌గౌడ్ డిమాండ్ చేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్స్, మురుగునీటి కాలువలు, కుంగిన రోడ్లకు మరమ్మతులు చేయాలని స్థానికులు ఆమెకు విన్నవించగా.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ దివ్య, నారాయణగూడ జల మండలి డీజీఎం సన్యాసీరావు, మేనేజర్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్, సీతారాంరెడ్డి, మహేశ్, జగదీశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పుప్పాలగూడలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

పుప్పాలగూడలో ప్రదర్శన నిర్వహిస్తున్న సిబ్బంది, కార్మికులు

మణికొండ, జనవరి 25: నార్సింగి మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడలో 35వ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, అపర్ణ జెనాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యమదర్మ ఎమ్మేజీ రమణబాబు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సీటు బెల్టు, హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు. మొత్తం 80 మంది సిబ్బంది, కార్మికులు పాల్గొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ జెనాన్ సేఫ్టీ అసిస్ట్ జనరల్ మేనేజర్ ఎస్.అజయ్‌కుమార్, కె.రామేశ్వరరావు, చంద్రకాంత్‌రెడ్డి, పవన్‌కుమార్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి

బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఏసీపీ శంకర్‌రాజు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు

బంజారాహిల్స్, జనవరి 25: ట్రాఫిక్ నిబంధనలు పూర్తిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నారు. బంజారాహిల్స్‌లోని షిండ్లర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సిబ్బందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు మాట్లాడుతూ.. పౌరుల భద్రత కోసమే ట్రాఫిక్ నియమాలు రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని పాటిస్తే అనేక ప్రమాదాలు నివారించవచ్చన్నారు. నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోతున్న ఘటనలను రోజూ చూస్తూనే ఉన్నామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణం కావద్దని సూచించారు.

క్రేన్ సాయంతో జెండా పోల్‌ను ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

రహ్మత్‌నగర్‌లో జెండా లొల్లి..

బీఆర్ఎస్ జెండా పోల్‌కు రంగుమార్చిన కాంగ్రెస్ నాయకులు

వెంగళరావునగర్, జనవరి 25: రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్సీఆర్ హిల్స్‌లోని దళిత స్టడీ సర్కిల్ వద్దనున్న బీఆర్ఎస్ పార్టీ జెండా పోల్ రంగును చెరిపేసి.. మూడు రంగుల జెండా పోల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంత సేపటి తర్వాత ఆ జెండాను తొలగించారు. పోలీసులు కూడా ఘటనా స్థలాన్ని సందర్శించి, శాంతి భద్రతను పరిశీలించారు. అయితే, తిరిగి అదే స్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా ఏర్పాటు చేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భగ్గుమన్నారు. జెండా పోల్ కొత్తది పెట్టుకుని రంగులు వేసుకుంటే తమకు అభ్యంతరం లేదని, బీఆర్ఎస్ పార్టీ గులాబీ రంగును చెరిపివేయడం మంచిది కాదన్నారు. కాంగ్రెస్ చిల్ల రాజకీయాలు చేయడం మానాలన్నారు. బీఆర్ఎస్ పట్ల ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఎవరూ చెరిపి వేయలేరని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.

కార్పొరేషన్‌లో అక్రమ వెంచర్లు..

అక్రమంగా వేస్తున్న వెంచర్‌లో పాతిన రాళ్లు

బండ్లగూడ, జనవరి 25: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ వెంచర్లు జోరుగా వెలుస్తున్నాయి. హెచ్ఎండీఏ పరిధిలో ఇంకా గ్రామ పంచాయతీ వెంచర్లు వేస్తూ రియల్టర్లు అందినకాడికి దోచుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ధన దాహంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతోంది. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. గజం ధర సుమారుగా రూ.50 వేల నుంచి 80 వేల వరకు పలుకుతుంది. నగర శివారు ప్రాంతం కావడంతోపాటు ఐటీ పరిశ్రమలు అంత్యంత సమీపంలోనే ఉండటంతో భూముల ధరలు పెరిగిపోయాయి. దీంతో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సాఫ్టువేర్ ఉద్యోగుల సైతం ఇక్కడ ఇండ్ల స్థలాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ వెంచర్లు వేస్తున్నారు.

ఎక్కడంటే...

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నం. 1లో మఫిల్ టౌన్‌షిప్‌కు ఆనుకొని కొందరు రియల్ ఎస్టెట్ వ్యాపారులు సుమారు 5 వేల గజాలలో ఓ వెంచర్ వేస్తున్నారు. పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే ప్లాట్ల హద్దులను నిర్ధారిస్తూ రాళ్లు వేసి.. నంబర్లు కూడా కేటాయించారు. స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ అధికారులు అక్రమార్కులకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలి..

కమిషనర్‌కు వినతిపత్రం

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

బండ్లగూడ, జనవరి 25: తమ కాలనీల్లో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ పలు కాలనీల వాసులు కమిషనర్ శరత్‌చంద్రను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. నర్సారెడ్డి, డాక్టర్స్ కాలనీల్లో డ్రైనేజీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని గురువారం స్థానిక నాయకులు పాపయ్య యాదవ్‌తో కలిసి కమిషనర్ శరత్ చంద్రకు వినతి పత్రం అందజేశారు.

కల్వర్టును మూసేసిన బార్ యాజమాన్యం

- కూల్చివేసిన మున్సిపల్ అధికారులు
- అనుమతులు లేకున్నా నిర్వహణపై కమిషనర్ ఆగ్రహం

కూల్చివేతలు చేపట్టిన మున్సిపల్ అధికారులు

మణికొండ, జనవరి 25: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఓ బార్ భవనానికి ఎలాంటి అనుమతులు లేవు. యథేచ్ఛగా నడుపుతున్నారు. అంతేకాదు.. బారులోని మురుగు నీటిని వర్షపు నీటి కాలువలోకి పంపిస్తున్నారు. బారు ముందు దుర్వాసన రాకుండా ఉండేందుకు.. ఎవరికీ కనిపించకుండా ఏకంగా స్లాబ్ వేశారు. గత వారం రోజులుగా దుర్వాసన రావడంతో స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. టస్కా బార్ నుంచి వస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ఈ బార్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన భవనానికి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని తేలింది. ఈ బారు భవనానికి అనుమతులివ్వాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు 'మామూళ్లు' తీసుకోవడంతో నిర్వాహకులు యథేచ్ఛగా మురుగు నీటిని కాలువలోకి వదిలేసి స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తేలింది. ఎట్టకేలకు గురువారం మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కల్వర్టుపై వేసిన పై కప్పును కూల్చివేసి.. మురుగునీటిని నిలువరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకు బాధ్యులైన టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

CAUTION NOTICE

It is hereby informed to the public in general that my client **Sri. M.Janardhan, S/o. Late Ramulu, Aged about 53 years, Occ: Business, R/o. H.No. 3-7-458/46, DP Nagar, Mansoorabad, L.B.Nagar, Hyderabad,** is intending to purchase all that the piece and parcel of the land bearing Plot No. 13, admeasuring to an extent of 378 Sq.yds or 316.04 Sq.Mts in Survey No's. 19/20, 19/22, 19/23, 19/25, 19/26 & 19/48 situated at **"Lakshmi Meridian City"** Ammapally Village, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana From **Sri Yasar Arafat, S/o. Mohd Mohiuddin Jeelani, age 50 years, Occ-Business, R/o. H.No. 8-2-608/M/12, Road No.12, Banjara Hills.** If any individual, firm, Company, HUF etc, have any ojections or claims over the said property they must raise their objections within one week from the date of this Notice.
Hence this Notice.

Sd/- Gade Sharat Kumar
Advocate
Off: Flat No. 404, S.K. Square 9 Apartments, Mansoorabad Main Road, Hyderabad-500068.
Ph: 9292900292 TS/2459/2007

పటిష్టమైన పాలనకు.. ఓటర్లు కీలకం..

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్

నారాయణగూడలోని బీజేఆర్ కాలేజీలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

ప్రతిజ్ఞ చేస్తున్న ప్రతినిధులు కృష్ణశర్మ, వినయ్‌సాగర్, జీహెచ్ఎంసీ సిబ్బంది

ఓటు విలువపై అవగాహన కల్పిస్తున్న అసోసియేట్ డీన్ ప్రశాంత్ కుమార్

బండ్లగూడ, జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ముగ్గుల పోటీల ద్వారా ఓటర